నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - కవిటి : గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిపిఓ భారతి సౌజన్య తెలిపారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రం కవిటీ పంచాయతీ కార్యాలయంలో మండల కార్యదర్శులతో డిపిఓ భారతి సౌజన్య, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సమీపిస్తుండడంతో అన్ని పంచాయితీలలో నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సౌకర్యం కల్పించాలని, ఇంటి పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలని, చెత్తతో సంపద కేంద్రాలు పనితీరు మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఈవోపి ఆర్డి శివాజీ పాణిగ్రహి, సీనియర్ సహాయకులు శ్రీధర్, ఈవో వీరభద్ర స్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ అమలయ్యేదెప్పుడు..?

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ.రమణమూర్తి

విశాలాంధ్ర - హిరమండలం : ఏళ్ల తరబడి సమగ్ర శిక్ష ఉద్యోగులు కేజీబీవీ కాంట్రాక్టు ఉపాధ్యాయునిలు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారనీ, వీరు కనీసం మినిమం టైం స్కేల్ కు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని అది అమలు అయ్యేది ఎప్పుడని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణ మూర్తి , జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ లు ఆవేదన వ్యక్తం చేశారు. హిరమండలం కేజీబీవీ ఉపాధ్యాయునిలతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అరకొర వేతనాలు చెల్లించి వీరిని వివక్షకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 352 కేజీబీవీ పాఠశాలలో ఉన్న 3168 కేజీబీవీ ఉపాధ్యాయునిలు, సమగ్ర శిక్షలో పని చేస్తున్న మిగిలిన 24వేల ఉద్యోగులకు 2019 జూలై 29న అప్పటి ప్రభుత్వం ఎల్సిక్యూ 11028 పేరిట ఒక మెమోను జీవో లు24, 40,5 ను విడుదల చేసి నేటికి ఏడో సంవత్సరం గడుస్తున్నా నేటికీ అమలకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వారికి ఎంటిఎస్ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష లో ఉన్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ను క్లస్టర్ మొబైల్ టీచర్లుగా మార్చి పాఠశాలలో హెడమాష్టర్లు 45రకాల యాప్‌లలో నమోదు చేస్తున్న డేటాను పర్యవేక్షణ చేస్తూ మండల విద్యాశాఖా కార్యాలయంలో అన్నిరకాల సాంకేతిక పనులు చేస్తూ మరో ప్రక్క ఏకోపాధ్యాయపాఠశాలలో డెప్యూటేషన్ మీద పాఠాలు బోధిస్తూ బండెడు చాకిరీ చేస్తున్నా ప్రతీ నెల జీతం వస్తుందో లేదో అన్న అయోమయంలో ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఈ మధ్య క్లస్టర్ రీఆర్గనైజేషన్లో భాగంగా ఒక్క మన జిల్లాలోనే 65 సీ ఆర్ ఏం టీ లను మిగులుగా చూపారని వీరిని బి కేటగిరి క్లస్టర్‌గా ఆయా క్లస్టర్ పాఠశాలనుండి దూరంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు సేవలు అందిస్తూ పాత కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు అందుబాటులో వారిని వినియోగించాలని అధికారులను కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రామకృష్ణ, ఎస్టియు హిరమండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.నాగరాజు, బి.గోవిందరావు, స్పెషల్ ఆఫీసర్ ఎస్ క్రిష్ణవేణి పలువురు కేజీబీవీ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న సమన్వయ కార్యకర్త అర్చన

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో గంటపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ అసిరితల్లి అమ్మవారి గ్రామ దేవత 14వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కూటమి సమన్వయ కార్యకర్త బగ్గు అర్చన శనివారం అసిరి తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారి గోత్ర నామాలు చదివి ప్రత్యేక పూజలుచేసి తీంర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యుటరీ కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కర్‌రావు పోలాకి మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు తెలుగు యువ సభ్యులు నీలపుసాయి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి లేదు! సంక్షేమం లేదు ! అమరావతే మా లక్ష్యం...!

- ఇది 2025-26 బడ్జెట్ స్వరూపం - నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు కేవలం అమరావతి అభివృద్దే లక్ష్యంగా చంద్రబాబు బడ్జెట్ ఉందని ఆమదాలవలస వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం ఆమదాలవలస నియోజకవర్గ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ మొదటి సంవత్సరం సూపర్ సిక్స్‌ను అటకె క్కించిన చంద్రబాబు, రెండో సంవత్సరం కూడా సూపర్ సిక్స్ లోని ఆడబిడ్డనిధి, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు హామీలను అటకెక్కించి, అమలు చేస్తామన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సగం సగం. నిధులను మాత్రమే కేటాయించిందని రవికుమార్ అన్నారు. 50 సంవత్సరాలకే బీసీ లకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఇప్పుడు ఆ పథకాన్ని ఎగ్గొం టింది పోగా, ఇప్పటికే తొలగించి న 1లక్ష 20 వేల పెన్షన్లతో పాటు మరో 10 లక్షల సామాజిక పెన్షన్లు తొలగింపునకు బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారని ఇదంతా పేదవారి పొట్ట కొట్టడ మేనని రవికుమార్ విమర్శించారు. దీపం పథకానికి తూట్లు పొడిచే విధంగా బడ్జెట్లో తక్కువ మొత్తం కేటాయించి, ఉద్యో గుల కోసం ఐఆర్, పిఆర్ సి వంటి వాటి ప్రస్తావన లే బడ్జెట్లో లేవని చింతాడ రవికుమార్ అన్నారు. అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి నాశనం చేసి శ్రీలంక గా మారుస్తున్నారని బీరాలు పలికిన చంద్ర బాబు 2025-2026 కు గాను 1లక్షా 4 వేల కోట్లు అప్పులు చేస్తామని బడ్జెట్ లో పెట్టారని, ఇలా అప్పు చేసిన మొత్తాన్ని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం కోసం ఉపయోగించకుండా తన రియల్ ఎస్టేట్ అభివృద్ధికోసం అమరావతిలో పెడు తున్నారని, అమరావతి కోసం 48 వేలకోట్లు టెండర్లు పిలిచారని, దీని బట్టి చంద్రబాబు రాష్ట్రాన్ని గాలికి వదిలి, ఒక్క అమరావతి మీదనే దృష్టి పెట్టి తన సంపద అభివృద్ధి చేసుకుంటున్నారని రవికుమార్ అన్నారు.

గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కవిటి : పశువులకు సోకే గాలికుంటు వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ జి. కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పుక్కళ్లపాలెం గ్రామంలో పశువైద్య శిబిరంను నిర్వ హించారు. ఈ సందర్భంగా 50 ఆవులు, పెయ్యలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. అలాగే 200 మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

విశాలాంధ - కవిటి : సహలాల పుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన రఘునాథ్ పాడి మెమోరియల్ టాలెంటు టెస్టో పెద్ద ఎర్రగోవింద పుట్టుగ ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎర్ర. హరికృష్ణ మొదటి స్థానం సాధించారు. మొత్తం 100 మార్కులకు గాను 93 మార్కులతో ప్రథమస్థానం సాధించాడంతో పాఠశాల వద్ద హెచ్‌ఎం దేవదాసు ఆధ్వర్యంలో విద్యార్థికి అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటి చైర్మన్ చంపా, వైస్ చైర్మన్ కిరణ్మాని, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

వర్క్ ప్రమ్ హోం ఉద్యోగుల గుర్తింపు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పొందూరు : వర్క్ ప్రమ్ హెూంపై ఆసక్తి కనబరుస్తున్న సాఫ్టేర్ ఉద్యోగుల సమాచారం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో శనివారం వర్క్ ప్రమ్ హెూం సర్వేను పరిశీలించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను, కంప్యూ టర్ విద్యను అభ్యసించిన ఉన్నత విద్యావంతులు ఇంటినుంచే సాఫ్టేర్ ఉద్యోగం చేయాలంటే వారికి అవసరమైన తగిన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతోందని చెప్పారు. అటువంటి విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలంలో ఈ సర్వేలో 400 మంది విద్యార్థు లను గుర్తించామని ఎంపీడీవో మన్మథ రావు కలెక్టర్కు తెలిపారు. ఈ సర్వేలో ఉన్న యాప్లో ఉన్న ప్రశ్నల గురించి సచివాలయ ఉద్యోగిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ దినకర్ విద్యార్థిని సర్వే చేసారు.

రోడ్ల నిర్మాణాలలో నాణ్యత లోపాలకు అధికారులే బాధ్యులు

విశాలాంధ్ర - పొందూరు : కేంద్ర నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణాలలో నాణ్యత లోపాలకు అధికారులే బాధ్యులవుతారని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అధికారులకు హెచ్చరించారు. మండలకేంద్రంలో నిర్మిస్తున్న రోడ్లు నిర్మాణాలను శని వారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పరిశీలించారు. రోడ్లు నిర్మానాల వద్ద అధికారుల పర్యవేక్షణ ఎందుకు ఉండడంలేదని పీఆర్ డీఈ చంద్రశేఖరన్న ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పీఆర్ సిబ్బంది లేకుండా నిర్మిస్తున్న రోడ్లలో నాణ్యత లేకుంటే ఎవరు బాధ్యులంటూ ప్రశ్నించారు. నిర్మాణాలపై క్వాలిటీకంట్రోల్ సిబ్బంది ఎప్పటికప్పుడు నివేదకలు ఇవ్వాలని ఆదేశించారు.

కొనసాగుతున్న అక్రమ కంకర వ్యాపారం

విశాలాంధ్ర - మందస : మండలంలో ఇసుక, రాయి, కంకర, చెరువుల మట్టి అక్రమ వ్యాపారం భారీ స్థాయిలో జరుగుతోంది. కాంట్రాక్టర్లకు, వ్యాపారులకు కాసుల పంట కురుస్తోంది బాహాటంగా అక్రమ వ్యాపారం జరుగుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నప్పటికీ ఈ అక్రమ రవాణా వ్యాపారంపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోస్ట, పొత్తంగి, భోగాపురం, పింపిడియా, మూలిపాడు, గౌడు గురంటీ, కొత్తపల్లి, సొండిపూడి, గ్రామాలకు ఆనుకోని ఉన్న మహేంద్ర తనయ నుంచి ఇసుక అక్రమంగా లారీలు, ట్రాక్టర్లు ద్వారా తరలిపోతుంది. అంతే కాకుండా సునాముది చానల్స్ లో ఉన్న ఇసుక, గెడ్డల్లో ఉన్న ఇసుక తరలి పోతుంది. అటవీ శాఖ ప్రాంతం నుండి కంకర, రాయిని తవ్వి తరలిస్తున్నారు. మండల కేంద్రమైన మందసతో పాటు మండలంలోని పలు సాగునీటి చెరువులు నుంచి మట్టి తవ్వి సరిహద్దుల్లో ఉన్న ఒడిషా గ్రామాలకు కూడా ఇసుక తరలిస్తున్నారు. అక్రమార్కులు స్మశానాలు కూడా విడిచి పెట్టడం లేదు. బైరి సారంగపురం గ్రామం పక్క ఉన్న స్మశాన స్థలాన్ని తవ్వేసి కంకరను తరలిస్తు చెరువులా తయారు చేసేసారు. అటవీ శాఖ అధీనంలో ఉన్న ప్రాంతంలో అక్రమంగా క్వారీలు నడుపుతున్నారు. వివిధ ప్రాంతాలలో ఉన్న కొండల ప్రాంతంలో కూడా కంకర, రాయిని తవ్వి పట్టుకుపోతున్నారు. ప్రతి రోజు లక్షల్లో అక్రమ వ్యాపారం జరుగుతున్న వాటిపై నిఘా కరువు అయింది. ఈ అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన ఉద్యోగులు నెలసరి వసూళ్లతో పాటు రోజు వారి వసూళ్ళు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రకృతి సిద్ధమైన వనరులు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ రవాణా జరుపుతూ కాంట్రాక్టర్లు లక్షల రూపాయలు అక్రమంగా గడిస్తున్నారు. ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ బిల్లు అదనపు వసూళ్ళుపై కలెక్టర్ ఆగ్రహం

- ఏజన్సీ లైసెన్సు రద్దు చేయాలని ఆదేశం

- నివేదిక అందించాలని డిఎస్ వోకు ఆదేశం

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రంలో ఇండేన్ గ్యాస్‌ఏజన్సీ గ్యాస్ వినియోగదారులనుంచి బిల్లుకంటె రూ.41 కంటే ఎక్కువ అదనపు వసూళ్ళు చేయడంపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ వుండరీ దినకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మండల కేంద్రంలో మూగోడు వీధిలో పించన్ల పంపిణీ పరిశీలన చేసారు. ఈ సమయంలో పలువురు మహిళ లు గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్ళు చేస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఎంత వసూలు చేస్తున్నట్లు కలెక్టర్ ఆడిగిన ప్రశ్నకు రూ. 870 నుంచి 880 వసూలు చేస్తున్నట్లు చెప్పారు. గ్యాస్ ధర తెలిసా అని కలెక్టర్ మహిళలను ప్రశ్నించారు. తెలియదని చెప్పడంతో వారి సెల్ఫోనులో బిల్లుకు సంభందించిన మెసేజ్ చూపించారు. రూ.829 కు బదులు అదనంగా 41 నుంచి 51 వసూలు చేస్తున్నట్లు గుర్తించి డిఎస్వోకు పోనులో మాట్లాడారు. గ్యాస్ ఏజన్సీ లైసెన్సును రద్దుచేసి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అంగన్వాడి కేంద్రానికి మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో శ్యామ సుంద్రపురం అంగన్వాడి కేంద్రాన్ని శనివారం కూటమి ప్రభుత్వం తరఫున బిజెపి నాయకులు సందర్శించారు. స్థానిక చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి పై భాగం నుండి స్లాబ్ పెచ్చులు ఊడి కిందకి పడుతున్నాయని, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలంటే భయంగా ఉందని ఫిర్యాదు మేరకు ఈ సందర్శించడం జరిగిందని బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్నీ పరమేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అధికారులుకు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించి పట్టించుకోని కారణంగా ఇబ్బందులు పడుతున్నామని, కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని, కనీసం త్రాగడానికి మంచినీరు కూడా లేదని తల్లిదండ్రులు చెపుతూ వాపోయారు. కాబట్టి సంబంధిత ఐసీడీసీ అధికారులు వెంటనే స్పందించి కేంద్రాన్ని మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు, బిజెపి సీనియర్ నాయకులు నేతింటి రాజారావు, అంగన్వాడి టీచర్ మరియు చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చెత్తతో సంపద కేంద్రాల ద్వారానే ఆదాయం

డీపీఓ భారతి సౌజన్య

విశాలాంధ్ర - కవిటి : పంచాయతీల్లో చెత్తతో సంపద కేంద్రాల నిర్వహణ సక్రమంగా చేపట్టి ఆదాయ మార్గాలు మెరుగుపరుచు కోవాలని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య గ్రామ పంచాయతీల సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శనివారం కవిటి, రాజపురం, బెజ్జిపుట్టుగతో పాటు పలు చెత్తతో సంపద కేంద్రాలను సందర్శించారు. బెజ్జిపుట్టుగ చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించి కార్యదర్శి చిన్నారి, సర్పంచ్ ఎస్వీ నారాయణ స్వామి లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెజ్జిపుట్టుగ పంచాయతీ పరిధిలో చెత్తను సేకరించి తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి ఆదాయ మార్గాలుగా విక్రయించడం జరిగిందని తెలిపారు. ఇలా విక్రయించిన ఆదాయం సుమారుగా 28 వేలు వరకు పంచాయతీ ఖాతాలో సమకూర్చినట్లు తెలిపారు. అనంతరం డిపిఓ భారతి సౌజన్య మాట్లాడుతూ బెజ్జిపుట్టుగ పంచాయతీలో చెత్తతో సంపద కేంద్రం పనితీరు ప్రశంసనీయంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణ స్వామి, కార్యదర్శి చిన్నారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్ డి.శివాజీ పాణిగ్రాహి, సీనియర్ సహాయకులు శ్రీధర్, ఈవో వీరభద్రస్వామి, రాజపురం పంచాయతీ కార్యదర్శి చందుత పాల్గొన్నారు.

మానవాళికి ఆదర్శం గురు మహారాజ్ ప్రభోదం

ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : అవతార వరేణ్యులైన శ్రీ రామకృష్ణ పరమహంస గురు మహారాజ్ ప్రబోధాలు విశ్వ మానవాళికి ఆదర్శమని శ్రీ రామకృష్ణ పరమహంస సేవా సమితి సమన్వయకర్త మందపల్లి రామకృష్ణ అన్నారు. పట్టణంలోని రామ కృష్ణ మందిరంలో పరమహంస జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస, శారదా దేవి వారి చిత్ర పటాలకు పూలమాలవేసి పుష్పాభిశేకం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కన్వీనర్ అంపోలు రామాచార్యులు, కో కన్వీనర్ కిల్లి భరత్ కుమార్, సభ్యులు ఆర్ రాజేశ్వరి, పి సోమేశ్వరి, ఆర్ హితేంద్ర, ఎస్ మధు, కే సంజీవరావు, వెంకటరమణ మూర్తి, బి.రామినాయుదు, పట్టణానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

5న ఎంఎస్ఎంఈ రుణమేళా

యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎం.వెంకట్‌తిలక్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎంఎస్ఎంఈ రుణాలకు సంబంధించి ఈ నెల 5న అంబేద్కర్ ఆడిటోరియంలో రుణమేళాను నిర్వహించనున్నట్టు యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ ఎం.వెంకట్ తిలక్ తెలిపారు. నగరంలోని వెంకటాపురంలో ఉన్న యూనియన్ బ్యాంకులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాకుళం రీజియన్ పరిధిలో 59 బ్రాంచ్‌లు ఉన్నాయని శ్రీకాకుళం జిల్లాలో 43 బ్రాంచ్‌లు, పార్వతీపురం జిల్లాలో 16 బ్రాంచ్‌లు ఉన్నాయని వివరించారు. వీటి పరిధిలో రూ. ఎనిమిది వేల కోట్ల మేర బిజినెస్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. డిపాజిట్ల రూపంలో రూ. 3,200 కోట్లు, రుణాల రూపంలో రూ. 4,800 కోట్లు మేర లావాదేవీలు జరుగుతున్నా యన్నారు. తమ బ్యాంకుల ద్వారా ఎంఎస్ ఎంఈల రూపంలో గృహ, రిటైల్, విద్య, గోల్డ్, వ్యవసాయ తదితర రుణాలన్నీ అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా ఈ నెల 3 నుంచి 7 వరకు దేశంలోని అన్ని బ్రాంచ్‌ల్లో ఎంఎస్ ఎంఈ రుణమేళా నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈనెల 5న శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో రుణమేళా నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లా ప్రజలు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాకు ముంబాయిలోని యూనియన్ బ్యాంకు ప్రధాన కార్యాలయం నుంచి జీఎం పి.శ్రీనివాస్ హాజరవుతారన్నారు. రుణమేళాకు వచ్చి రుణాలు అవసరమైన వారికి ధ్రువపత్రాలను పరిశీలించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ రుణమేళాను వినియోగించుకొని అందరూ వ్యాపారం ప్రారంభించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కావున ప్రజలు పెద్ద ఎత్తున ఈ రుణమేళాలో పాల్గొని విజయవంతం చేయాలని వెంకట తిలక్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ హెడ్ పి.రవి పాల్గొన్నారు.

మొక్కలను నాటండి.. అవి మిమ్మల్ని దీవిస్తాయి

విశాలాంధ్ర - హిరమండలం : మొక్కలను నాటండి అవి మిమ్మల్ని దీవిస్తాయని హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు అన్నారు. శనివారం పాతపట్నం నుండి హిరమండలం వరకు 20 కిలోమీటర్లు పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ యాత్ర చేశారు. ప్రతి ఒక్కరూ సైకిల్ని ఉపయోగించాలని దూరంగా ఉన్న ప్రదేశాలకు మరియు అర్జెంటుగా వెళ్ళాల్సి వచ్చినప్పుడు మాత్రమే మోటార్ సైకిల్ ను ఉపయోగించాలని తద్వారా పెట్రోల్ ను ఆదా చేయవచ్చని తెలిపారు. సైకిల్ తొక్కేవారు చాలా ఆరోగ్యంగా ఉంటారని బిపి, షుగర్ ఇతర వ్యాధులకు దూరంగా ఉంటారని, కండరాలు బలంగా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. దారిలో ఉన్న స్కూళ్లకు వెళ్లి విద్యార్థులకు సైకిల్ ను ఉపయోగించాలని అలానే మొక్కలను నాటండి అవి మిమ్మల్ని దీవిస్తాయనే నినాదాన్ని పాఠశాల విద్యార్థులు చేత చెప్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పెంచాలని, మొక్కలు లేకపోతే మనం జీవించలేమని తెలియజేశారు. మొక్కల్ని నాటి పెంచినవారు ఉన్నత స్థానంలో ఉండడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సాధ్యమైనంత వరకు ఇంటి పెరటిలో, పొలాలు, చెరువు గట్లలో మరియు పాఠశాల ఆవరణములో మొక్కలు ప్రతి ఒక్కరు నాటాలని తద్వారా భూమిమీద ఉష్ణోగ్రతను, కరువులను నివారించవచ్చని ఈ సందర్భంగా కేశవరావు తెలియజేశారు. అవిలింగి జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి అక్కడ పాఠశాల ఆవరణంలో అశోక్ మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. దారిలో ఉన్న స్కూళ్లు సందర్శించి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పైన ప్రేరణ కలిగించారు. పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర చేపట్టిన కేశవరావు ను పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

సంతబొమ్మాలి ఎంపీ యూపీ పాఠశాలకు బహుమతులు పంట

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : జాతీయ సైన్స్ డే సందర్భంగా సారవకోట మండలం మదనాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో సంతబొమ్మాలి ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పథకాల పంట పండింది. విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, 4, ఎనిమిదవ, స్థానాలు కైవసం చేసుకొని విజయడంకా మ్రోగించారు. పాఠశాలకు చెందిన కొయ్యన మోహన్, కానూరు నవ్యశ్రీ, కొన్న వర్షిని, దూబ రోహిత్ కుమార్ ప్రథమ బహుమతి లు కైవసం చేసుకున్నారు. తంగి ప్రియాంక, చింతలపూరి ప్రణీత, ముద్దాడ నితీష్, కొన్న యతీష్ ద్వితీయ బహుమతులు లభించాయి. ఫంగ సాత్విక, కానూరు తరుణ్ చంద్, కొన్న ధరణిధర్, మొండి ఉదయ్ కుమార్ 4వ బహుమతులు లభించాయి. సిర్ల జ్యోత్స్న, తిప్పాన దుర్గాప్రసాద్, కొన్న లోహిత, కొన్న ధరణి 8 వ బహుమతిని గెలుచుకున్నారు. మొదటి బహుమతిగా రూ.3333 నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూపాయలు 2222 నగదు, షీల్డ్, సర్టిఫికెట్,. 4వ బహుమతిగా రూపాయలు 558 నగదు, షీల్డ్, సర్టిఫికెట్ లు పొందారు. 8వ బహుమతిగా రు.216 నగదు, షీల్డ్, సర్టిఫికెట్ పొందారు. విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు జే చిన్నవాడు డి అర్జునుడు. గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణారావు, అల్లు రమేష్ కుమార్, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్‌ఎం రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లిక, షాలిని పాల్గొన్నారు.

ఇది నిర్మాణాత్మకమైన బడ్జెట్ : టీడీపీ నాయకులు ముడిదాన ఆనంద్ కుమార్ వడ్డెర

విశాలాంధ్ర - టెక్కలి : ఇది నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని ఆనంద్ కుమార్ వడ్డెర శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని, వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారనీ, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా శజలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మత్స్య కారుల జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని ముడిదాన ఆనంద్ కుమార్ వడ్డెర అన్నారు. టెక్కలి నియోజక వర్గంలోని మంత్రి కింజరాపు అచ్చనాయుడు ఆధ్వర్యంలో చాలా బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళు తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు,అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని ఆయన చెప్పారు. పంటలకు ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని, సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,మంత్రులకు శ్రీకాకుళం జిల్లా మరియు టెక్కలి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముడిదాన ఆనంద్ కుమార్ వడ్డెర పేర్కొన్నారు.

మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేత డాక్టర్ శిమ్మ శైలజ

విశాలాంధ్ర - పోలాకి : శ్రీకాకుళం జిల్లాకు చెందిన క్రీడా కారిణి డాక్టర్ శిమ్మ శైలజ విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలిచారు. విజయవాడ క్లబ్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2024-25 లో శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం మబగాం గ్రామానికి చెందిన శిమ్మ శైలజ 35ం మహిళల సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఏపీబీఏ) నిర్వహించిన ఈ పోటీలలో శైలజ తన అద్భుతమైన ఆటతీరుతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా, ఏపీబీఏ అధ్యక్షులు ఎం.ద్వారకానాథ్, కార్యదర్శి డాక్టర్ పి.అంకమ్మ చౌదరి, అలాగే ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లాసాని విజయ్, రెఫరీ జెకె తదితరులు శైలజను అభినందించారు. ఈ విజయం శ్రీకాకుళం జిల్లా మాస్టర్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని వారు కొనియాడారు. పోలాకి మండలం మబుగాం గ్రామంలో ధర్మాన అప్పారావు, లక్ష్మిల కుమార్తె అయిన శిమ్మ శైలజ తన విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ.. తాను ఓం పరంపర ఆధ్యాత్మిక సంస్థలో భగవద్గీతను బోధిస్తున్నానని, గీతను నేర్చుకోవడం, అర్థం చేసుకోవడం, ఆచరించడం ద్వారా దివ్య ఆనందాన్ని పొందవచ్చని అన్నారు. ఫలితం గురించి ఆలోచించకుండా పనిచేయడం వల్లనే తాను ఈ బ్యాట్మెంటన్ టోర్నీలో విజయం సాధించగలిగారని చెప్పారు. వచ్చే నెల 12వ తేదీ నుండి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు సిద్ధమవుతున్నానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్లాస్టిక్‌తోనే పర్యావరణానికి ముప్పు

విశాలాంధ్ర-నరసన్నపేట: మనిషి మనుగడకు హాని తలపెట్టే ప్లాస్టిక్‌తోనే పర్యావరణానికి కూడా ముప్పు అని, సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల అన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టులను ఉపాధ్యాయులు పరిశీలించి, అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన 'వద్దు బాబోయ్ వద్దు ప్లాస్టిక్' అనే చిరు నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కృష్ణమూర్తి, హైమావతి, లక్ష్మణరావు, రవికిరణ్, బి.కేశవరావు, అమ్మినాయుడు, భీమారావు, సునీత, సుభాషిణి, లక్ష్మీ, భవానీ, అప్పన్న, తిరుమల, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పలాస ప్రజల కల నెరవేరబోతోంది..

రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
రూ.46.64 కోట్ల రైల్వే శాఖ నిధులు మంజూరు
జిల్లా ఎంపీ, పలాస ఎమ్మెల్యే కృషి ఫలితం

విశాలాంధ్ర-పలాస: దశాబ్దాలుగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలతోపాటు, ఉద్దానం గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్న చిరకాలం కల నెరవేరబోతుంది. పలాస రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి 46.64 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రభుత్వ జీవోను విడుదల చేసింది. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి,జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇటీవల ఢిల్లీ వెళ్లి పలు సమస్యలపై కేంద్ర మంత్రులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. పలాస రైల్వే గేట్ వద్ద అర్ధంతరంగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ వంతెన పనులు పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కోరారు. ఈ విషయమై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. కూటమి ప్రభుత్వం ఆవిర్భవించాక ఈ ప్రాంతం అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే ఎమ్మెల్యే గౌతు శిరీష రైల్వే వంతెన పూర్తి చేయాలనే దీక్ష... పట్టుదల... కృషి సత్ఫలితాన్నిచ్చింది. ఇందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారం ఎనలేనిది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ఈ ప్రాంత ప్రజల ప్రయాణ కష్టాలను తొలగించేందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్పందించడంతో రైల్వే శాఖ నిధులు మంజూరు చేసింది. ఇదిలా ఉండగా నిత్యం



రద్దీగా ఉంటూ పలాస, బెండి గేటు వద్ద రైల్వే గేటు పడడంతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అప్పటి టెక్కలి ఎమ్మెల్యే దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర 2006లో బెండి గేటు కాశీబుగ్గ గేట్ల వద్ద ఫ్లై ఓవర్ వంతెల నిర్మాణానికి అంకురార్పణ చేశారు. వాటి నిర్మాణానికి 28 కోట్లు నిధులు మంజూరు చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంను కోరారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయడంతో పలాస, బెండి గేటు రైల్వే గేట్లపై వంతెన నిర్మాణ పనులకు 2009లో శంకుస్థాపన చేశారు. ఈ రెండు గేట్ల వద్ద ఒకేసారి పనులు ప్రారంభమయ్యాయి. బెండి గేటు ఫ్లై ఓవర్ వంతెన పనులు పూర్తయి వాహన రాకపోకలు జరుగుతున్నాయి. కానీ పలాస రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పనులు నత్త నడకన సాగుతుండటంతో వాహనాల రాకపోకలు తలనొప్పిగా మారింది. వంతెన పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్న పూర్తి కాకుండా నిలిచిపోయాయి. గత రెండు ప్రభుత్వాల్లో రైల్వే వంతెన నిర్మాణంలో ఇల్లులు, దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయడంలో కాలయాపన జరగడంతో ముమ్మరంగా పనులు జరగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించిన పనులు నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన నేటికీ పూర్తి కాలేదు. గత తెలుగుదేశం, వైసీపీ పాలనలో అంతంత మాత్రమే పనులు జరిగాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రైల్వే వంతెన పనులు పూర్తయిపోతాయని ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పలాస రైల్వే వంతెన పూర్తి చేసి ప్రజలకు కానుకగా ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యతగా గుర్తించారు. దీనిలో భాగంగా ఇటీవల కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సహకారంతో హస్తినలో పర్యటించి పలాస నియోజకవర్గంకు సంబంధించి అనేక సమస్యలపై కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. ఆమె కార్యదీక్షతను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ గుర్తించి రైల్వే వంతెనను పూర్తి చేసేందుకు సవరించిన నిధులు మంజూరు చేయడం పట్ల కూటమి నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిరుధాన్యాల ఉత్పత్తిని ప్రోత్సహించండి

విశాలాంధ్ర-మందస: గ్రామీణ ప్రాంతంలో ఏర్పడిన రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో మహిళా రైతులంతా ప్రకృతి వ్యవసాయంతో పాటు చిరుధాన్యాల ఉత్పత్తిని ఎక్కువగా ప్రోత్సహించాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. శనివారం మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ఎఫ్.పి.ఓ. (ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్) బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన రైతులను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన వన్ ధన్ వికాస కేంద్రాలకు రైతులు పండించిన పంట అంతటినీ ప్రాసెసింగ్ నిమిత్తం అప్పగించాలని తెలిపారు. జీడి పంటను కొండలోగాం వీ.డి.వీ.కే. ద్వారా మండలంలో గల రైతులంతా ప్రాసెస్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ వర్మీ కంపోస్ట్, పశువుల ఎరువు, పెంట గత్తము తో కూరగాయలు తదితర పంటలను ప్రోత్సహించాలన్నారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సామలు, ఉదలు, కొర్రలు,సజ్జలు తదితర మన తాతల నాటి పురాతన వ్యవసాయ పద్ధతిలో దేశవాళీ ఆవు మూత్రంతో తయారుచేసిన కషాయాలను ఉపయోగించి చీడ పీడలు లేకుండా అధిక దిగుబడులను కూడా సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.పి.ఓ. సి.సి. తారక మోహన్, అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వోఏ.లు రైతు ఉత్పత్తిదారు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోరుభద్ర,స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీ పాగోటి రామకృష్ణ మాస్టర్ ను ఫేర్వెల్ డే ఫంక్షన్ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్లేవలస ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత రామక్రిష్ణ మాట్లాడుతూ, వల్లే వలస ఉన్నత పాఠశాల పూర్వవైభవానికి తన వంతు కృషి చేస్తానని, పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి సాయిశక్తుల కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు రెడ్డి అప్పన్న, రెడ్డి సూరిబాబు మాస్టర్, వారణాసి రామారావు మాస్టర్, భాస్కర రావు మాస్టర్, ఇప్పిలి అప్పన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు శవ్వాన ప్రసాదరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర-కంచిలి: కంచిలి మండలం శ్రీరాంపురం పంచాయతీ చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెందిన మార్పు కమల అనే మహిళ కొద్దినెలల క్రితం అనారోగ్యంతో బాధ పడుతూ శస్త్రచికిత్స చేయించుకోవల్సి వచ్చింది. బాధిత కుటుంబం పేదరికంలో ఉండడంతో ప్రభుత్వ ఆరోగ్య సేవలకు అనుకూలంగా లేకపోవడంతో అప్పులు చేసి పెద్దమొత్తం వైద్యానికి ఖర్చు చేయాల్సి వచ్చింది. బాధిత కుటుంబీకులు మండల టీడీపీ పట్టణ కార్యదర్శి మాదిన రామారావు దృష్టికి తీసుకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయం కోసం అభ్యర్థించారు. ఆయన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరడంతో ఆ మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 25వేలు రూపాయలు మంజూరు కాగా శనివారం ఆర్థిక సహాయాన్ని బాధితురాలు కమలకు మాదిన రామారావు చేతుల మీదుగా చెక్కు ద్వారా అందించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సతీష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణ పరమహంస జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో శనివారం శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రామకృష్ణ పరమహంస 190వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రామకృష్ణ మఠంలో శనివారం ఉదయం నుంచి జరిగిన కార్యక్రమంలో విశేష పూజలు నిర్వహించి భగవద్గీత పారాయణం చేపట్టారు. భక్తిగీతాలను ఆలపించారు. పలువురు పెద్దలు ఆధ్యాత్మిక సందేశాలను అందించారు. ఈ సందర్భంగా కళాకారుడు దుద్ది రాజును సంస్థ ప్రధాన కార్యదర్శి గరుడాచలం శంకరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పురవీధుల్లో రామకృష్ణ పరమహంస రథాన్ని ఊరేగిస్తూ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎం.అప్పారావు, ఆర్.నారాయణ, కామేష్, జి.రామకృష్ణ, జె.హరికృష్ణ, బి.చంద్రశేఖర్, మలిపెద్ది వేణు, కొంచాడ వేణు, దుద్ది వీర్రాజు, గోవిందరాజులు, బాబూరావు మాస్టారు, లక్ష్మీనారాయణ, పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

విశాలాంధ్ర-సోంపేట: కాన్పూర్లో మూడు రోజుల క్రితం కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న ఐటిబిపి విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న జవాన్ కోరికాన రవి అంత్యక్రియలను శనివారం సోంపేట మండలం శారదాపురంలో సైనిక లాంఛనాలతో షాక్ శాస్త్రి డ్రిల్ల్ తో నిర్వహించారు. ఫిబ్రవరి 27న కుటుంబ కలహాలతో రవి కాన్పూర్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చిన సైనిక అధికారులు గ్రామస్తుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలను జరిపించారు. ఆర్మీ జవాన్ కొరికాన రవికి భార్య కమల తో పాటు పిల్లలుశ్యానవి, కళ్యాణ్ లు ఉన్నారు.

ఉత్సవాలకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగం లో కొలువై ఉన్న శ్రీ మద్యేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులు జరుపుకుంటూ చివరి రోజు శుక్రవారం చక్రతీర్థ సాన్నాళ్లతో ముగిసింది. లక్షలాదిమంది భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమాంలో పాల్గొన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి అన్ని శాఖ అధికారులు తన వంతు సంపూర్ణ సహకారం అందించి విజయవంతం చేసినందుకు శ్రీముఖలింగం గ్రామం తరపున హృదయపూర్వక అభినందనలు అని సర్పంచ్ తమన్న గారి సతీష్ అన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 132 మంది విద్యార్థులకు గాను 127 మంది పరీక్షల పరీక్షలకు హాజరు కాగా ఇందులో ఐదుగురు రాలేదు. సిఎస్‌గా నారాయణరావు, డిపార్ట్మెంట్ ఆఫీసర్‌గా నాగేశ్వరరావు వ్యవహరించారు.

రికార్డులకే పరిమితం మహిళా రిజర్వేషన్

- మండల సమావేశంలో కనిపించని మహిళలు

విశాలాంధ్ర-జలుమూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన చాలా గ్రామాల్లో ఆ రిజర్వేషన్లు కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళలకు సమాన హక్కు కల్పించాలని రాజ్యాంగపరంగా వారికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సభ్య సమాజంలో ప్రత్యేక సమావేశాల్లో ఒక స్థానం కల్పించాలని ఆనాడు రిజర్వేషన్లు ఏర్పాటు చేశారు కానీ కేవలం నామ మాత్రమే రికార్డులకే పరిమితమైందని విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో సార్వకోట లో శనివారం జరిగిన మండల సమావేశంలో 15 మంది ఎంపీటీసీలకు 9 మంది మహిళలే ఉన్నారు. సమావేశంలో మాత్రం ఒక్కరు కనిపించకపోవడం విశేషం. ఇది రికార్డులో మాత్రం మహిళలకే ప్రాధాన్యత అంటున్నారు అలాగే 35 పంచాయతీ సర్పంచులు గాను 18 మంది మహిళలు ఉండగా ఒక్కరు కూడా కల్పించకపోవడం అనేక విమర్శలు వస్తున్నాయి. రాజ్యాంగపరంగా మహిళలకే కేటాయించిన రిజర్వేషన్ సమావేశాలకు ఎందుకు హాజరవడం లేదని చర్చ జరగకపోవడం విచారకరం కోరం లేకుండా సమావేశాలు జరగకూడదు. మరి మహిళలు లేకుండా ఎలా సమావేశాలు జరుగుతున్నాయని సర్వదా చర్చగా వినిపిస్తున్నాయి. 15 మంది ఎంపీటీసీలకు 9 మంది మహిళలు అయితే ఒక్కరు కూడా సమావేశంలో కనిపించకపోవడం విచారకరం. వారి ప్రతినిధులే సంతకాలతో సమావేశం నిర్వహించడం రాజ్యాంగం విరుద్ధం కాదా అని అనేకమంది విమర్శలు చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇటువంటి రిజర్వేషన్లు అమలు చేయుటకు బాధ్యత తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించండి

అధికారులకు ఎమ్మెల్యే బగ్గు హితవు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రజలు అధికారులు ఇచ్చిన సమస్యలపై పరిశీలించిసత్వరమే పరిష్కరించాలని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సారవకోటలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వాటన్నింటినీ అధికారులు పరిష్కరించాలని సూచించారు మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు అంశాలను వివరించారు. ప్రజాక్షేమమే పరమావదిగా భావిస్తున్న తమ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం అభివృద్ధి సమస్యల పరిష్కారమే ధ్యేయగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అనేక మారుమూల గ్రామాలకి పక్క రహదారులు నిర్మాణం చేపట్టి ప్రజల మన్ననలను పొందుతున్నామని వివరించారు. ఆయనతోపాటు ఎంపీడీవో పీవీఎం మురళీమోహన్ కుమార్, తాసిల్దార్, మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ, పలు శాఖ అధికారులు వలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలలో నాడు-నేడు రికార్డులు పరిశీలన

విశాలాంధ్ర-పొందూరు: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నాడు-నేడు పనులకు సంభందించిన ఖర్చుల రికార్డులు తీర్మాణాలు, బ్యాంకు చెక్కులను ఏపీఈడబ్ల్యూడివో అధికారులు శనివారం పరిశీలించారు. గత పిఎంసీ చైర్మన్, నాడు-నేడు పనులు చేపట్టిన జి. హేమలత పనులలో అవినీతి, తనకు బిల్లులు చెల్లించక పోవడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు డీఈ కె. రాములు, ఏఈ సాయికిరణ్ రికార్డులు పరిశీలించారు. రికార్డులలో పలు లోపాలను గుర్తించారు. కొన్ని తీర్మానాల కాపీలలో హేమలత సంతకాలలో తేడాను గుర్తించారు. పాఠశాలనుంచి 10 వతరగతి పూర్తై వెళ్ళి విద్యార్ధి తండ్రా సంతకాలు కొనసాగించినట్లు గుర్తించారు. అధికారుల ప్రశ్నలకు హెచ్‌ఎం వెంకటరావు ఎటువంటి సమాదానాలు ఇవ్వలేకపోయారు. ఫిర్యాదుదారురాలు పెయింటింగ్లో బకాయి ఉన్నా ఇవ్వలేదని, ఫిర్యాదుచేసారని దీనిపై అధికారులకు నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు.

తమకు రక్షణ కల్పించాలి

- తహసీల్దార్ కార్యాలయం వద్ద మత్స్యకారులు నిరసన

విశాలాంధ్ర-కవిటి: పెద్ద కర్రివానిపాలెం మత్స్యకారులం అంతా సముద్రంలో వేటకు వెళ్ళె సమయంలో తమ బోట్లను ఇద్దివానిపాలెం పొగురు వద్ద జాగ్రత్త చేసుకుంటు వేట సాగిస్తున్నాం. అయితే ఇటీవల మా పెద్దకర్రివానిపాలెం మత్స్యకారులు తమ పొగురు వద్ద బోట్లు ఉంచి అక్కడ వేటసాగించవద్దని, అక్కడ బోట్లు ఉంచకూడదని ఆ గ్రామ మత్స్యకారులు తెలపడంతో శనివారం పెద్దకర్రివానిపాలెం మత్స్యకారులు కవిటి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ మురళీమోహన రావు,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఎస్సై వి రవివర్మ లకు వినతి పత్రం అందించారు. దీనిపై తహసీల్దార్ మురళీ మోహన రావు మాట్లాడుతూ ఇరు గ్రామస్తులను ఓచోట సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, మత్స్యకారులు కర్రీ యువరాజులు,కే వాసుదేవ్ , కే రుద్రయ్య ,మాధవరావు,నరసింహమూర్తి,భాస్కర్ రావు,లోహిదాస్, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-జలుమూరు: శ్రీకాకుళం జిల్లాలో వివిధ మండలాల్లో ఉన్న గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ గిరిజన ఐక్యవేదిక నాయకులు చౌదరి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి పలువురు సభ్యులు శనివారం కలిసి వినతి పత్రాలు అందజేశారు మండల వైస్ ప్రెసిడెంట్ బి తులసయ్య హరిపురం ఆనందరావు దండాసి పలువురు సభ్యులు పాల్గొన్నారు శంకర్రావు హామీ ఇచ్చారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం..!

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం రెంటికోట గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురి అయ్యే వారిని ఎలా ఆదుకోవాలని అవగాహన కోసం ఒక షార్ట్ ఫిలింను పలాసకు చెందిన ఫయాజ్ మరియు గ్రీన్ ఆర్మీ సంయుక్తంగా జీకే ప్రసాద్ దర్శకత్వంలో శనివారం నిర్మించారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఏ విధంగా చికిత్స అందించాలో షార్ట్ ఫిలింలో వివరించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగే సమయంలో ఆసుపత్రికి చేరే బాధితులు 60 నిమిషాల్లో చేరినట్లయితే దీన్ని గోల్డెన్ అవర్ అని అంటారని, బాధితున్ని సురక్షంగా తీసుకొచ్చినట్లయితే చికిత్స చేసేందుకు అనుకూలంగా ఉండి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. పలాసకు చెందిన దిలీప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ స్మరతన్ యాక్ట్ ప్రకారం రోడ్డు ప్రమాదం గురి అయ్యే వ్యక్తిని కాపాడే సమయంలో బహుమతిస్తూ..ఏ విధమైన పోలీస్ కేసు కానీ ఉండదని, ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ షార్ట్ ఫిలిం లు నటించిన తేజ ,ప్రభావతి రెంటికోట యువత పాల్గొన్నారు.

ఎల్వీఆర్‌లో అలరించిన జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం పలువురిని అలరించింది. కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు ప్రాజెక్టులు రూపొందించి, తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ప్రసాదరావు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ ఉనికిని చాటిన వ్యక్తి, సి.వి.రామన్ అని తెలిపారు. ఆసియాలోనే అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ శక్తిని కనుక్కొని, నోబెల్ బహుమతిని కైవసం చేసుకున్న తొలి భారతీయుడని అన్నారు. అనంతరం కళాశాల ఎకడమిక్ డైరెక్టర్, జి.వి.జగన్నాథ్ మాట్లాడుతూ విద్యార్థులు సి.వి.రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశాన్ని ఉన్నత దిశగా అభివృద్ధి పరిచే విధంగా నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు, బి.రవీంద్ర, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, పి.మోహనరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ డేలో పాల్గొన్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో శనివారం సైన్స్ డే నిర్వహించారు. స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో సత్యవరం గ్రామంలో శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలకు చెందిన విద్యార్థులు మాదక ద్రవ్యాలపై గ్రామస్థులకు చైతన్యం కల్పించారు. మత్తు మందులు నియంత్రణ-చట్టపరమైన ప్రభుత్వ నిబంధనలు అనే అంశంపై కళాశాల దత్తత గ్రామమైన సత్యవరంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంతకు ముందు నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి సత్యవరం గ్రామం వరకూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత మాట్లాడుతూ నేటి యువత విద్య, ఉద్యోగం, ఆర్థిక సమస్యలకు సానుకూల దృక్పథంతో పరిష్కారం కనుగొనాలని తెలిపారు. అలాగే నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా ఉండాలన్నారు. ఈగల్ కో-ఆర్డినేటర్లు, ఏ.పవిత్ర, డా.జి.రవికుమార్ మాట్లాడుతూ మత్తు పధార్థాలైన నికోటిన్, కొకైన్, గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలు స్వీకరించి, ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా దిగజారవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యు.బి.ఏ కో-ఆర్డినేటర్, పి.ఢిల్లేశ్వరరావు, పూజా భరధ్వాజ్, పరమేశ్వరరావు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.